

డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియును, బలమును

ఆరోగ్యము నిచ్చును.

నమ్మకమైన

నగల దుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, క్రొత్తరకాలు పేటికే ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.

బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు.




పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈశ్వార వ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5-0-0

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంత పేట - నెల్లూరు.

యస్. కె. వేలు & సన్సు

(గడియారాలు - కంటిఅద్దాలు)

వెలక్ట్రిక్ ల్యాంప్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, షీల్డ్ మీద ఉండునట్టే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు ఫేనులు అన్ని మావద్ద దొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,
ట్రంకురోడ్డు- నెల్లూరు.




LATEST INVENTION

For All Make & Model of Cars, Buses & Trucks

*

To Protect Engine
Improve Motor Efficiency
Minimise Engine Repairs
ECONOMISE BUDGET

Add One Cube for Every 2 Gallons of Petrol.

*Box of 1 Doz. Cubes Rs. 1-8-0.*

*Available With:*

Kavali Bros, Gudur (Nellore Dt.)

కోనేటప్పడు
ట్రేడు మార్కు
జామాఆయిల్
గమనింపుడు
వివిధరకములగు నొప్పులకును, బాధలకును
అన్నిచోట్ల అమ్మబడును.
అమర్‌చెంద్, శోభాచెంద్ P.T. మద్రాసు.

శ్రీ రామకృష్ణమిల్సు

స్వదేశీ స్టోర్సు

ట్రంకురోడ్డు
నెల్లూరు.

నవనాగరికతననుసరించి బనారస్ - బెంగుళూరు పట్టుచీరెలు, సరిగెవస్త్రాలు, ప్రింటు వాయిలు క్రొత్తరకం చీరెలు, షిల్కు-జాకెట్లు - షర్టింగులు, కోటింగులు, కోరినవన్నీ ఒకే వెలకు యిచ్చెదము. నమ్మకానికి మేము చిరపరిచితులము.

—రాయవరపు జగన్నాథం.




నకిలీ మందులను చూచి మోసపోకుడు

అమృతాంజనము

అన్నినొప్పులను నిర్మూలించుచుండు

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన దివ్యౌషధము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.

వి. వి. నాయుడు & సన్సు

బుక్ సెల్లెర్సు, నెల్లూరు. బ్రాంచి: ట్రంకురోడ్డులో

మా పుస్తకాలషాపు బ్రాంచిని, ట్రంకురోడ్డులో చతుర్వేదుల బిల్డింగులో స్థాపించినాము. మీకు కావలసిన అన్ని పుస్తకాలు మావద్ద దొరకును.

వి. వి. నాయుడు & సన్సు.

*Why Not You Use & Enjoy*

HIGH CLASS TEAS

(PEKOE & ORANGE PEKOE)

SHELL BRAND

REPUTED NILGIRIS PRODUCTION
TRADE ENQUIRIES SOLICITED

KAVALI BROS, GUDUR
*(Nellore Dt.)*

Piles Specialist:

మూలవ్యాధులు, భగందరాలు, లూటీలు, ఎంతకాలాన్నుంచి ఉన్నా, ఏ పరిస్థితులలోనున్నా, ఆపరేషను లేకనే త్వరలో నెమ్మది చేయబడును.

డాక్టరు: ధనంజయనాయుడు,
శిఖరంవారివీధి, నెల్లూరు.

కుష్టు బొల్లి: వగైరా

కుష్టు, బొల్లి మేహవ్యాధులు, నరాల, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం
వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటర్
జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, గుదవాతం, తిమ్మిరి, తిమ్మెర్లనువ్యాధులలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల సెట్ రూ. 8-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు
183 కాకర్లవారివీధి, నెల్లూరు.




ఒకసారి "వెల్‌కమ్ బీడి" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు శీఘ్రముగా తయారు చేయబడి యున్నవి. కోరిన ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

ధాతుపుష్టికరము, శక్తివర్ధకము

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత, వాలబద్ధకము, స్వప్నస్ఖలనము కీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు 1

నిమోనివిజారిని వటిక

వారుణి క్షీణ వృద్ధిచేసి, బలహీనులను, వృద్ధులను వివాహజీవితములోని సౌఖ్యమును దిశల చేయుచున్నవి. డబ్బీ రు 1.

మదనమంజరిఫార్మసీ, వైద్యుల కార్యాలయము మద్రాసు.

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు
కావలి: ఓరియంటల్ స్టోర్సు
గూడూరు: రాం శేఖర్ ట్రేడింగ్ కంపెనీ.

# సామ్రాజ్య చెలిమి మహిమ

(మొదటపేజీ తరువాయి)

వాడే, "రెవల్యూషనరీవార్" (విప్లవయుద్ధం లేక ప్రజాయుద్ధం) అని అంగీకరించవలెను.

ఈ పరిస్థితులు లేకున్నా వా యుద్ధస్వభావం మారుటకు? లేదే. అట్టితరి యుద్ధకాలాల ప్రజలపై భరిని గురించి అంతర్జాతీయపార్టీ ఏమి చెప్పింది?

"యుద్ధంవల్ల ఏర్పడిన ఆర్థిక రాజకీయ కల్లోలాలను వినియోగించుకొని, ప్రజల చైతన్యం పెంపొందించి, ధనిక వాదమువిధ్వంసం చేయుటకు పూనుకోవాలి" అనియేగదా?

సామ్రాజ్యవాదులు, ధనికవాదులతో యుద్ధకాలంలో చెలిమిచేయు విప్లవబృందాలను హెచ్చరిస్తూ లెనిన్ పల్కిన మాటలు.

"ఒకవంక యుద్ధప్రయత్నాలకు, కార్యకలాపాలకు తోడ్పడుతూ, మరొకవంక విప్లవం సాధించుటకల్ల... ఓవంక తమసామ్రాజ్యవాదమును బలపరచుతూ, మరొకవంక శత్రు సామ్రాజ్యవాదమును నిరసించి ఎదిరించినా, మొత్తంమీద సామ్రాజ్య వాదమును బలపరచుటే యగును"

## లెనిన్ అంత్యసందేశము

మరొక్కమాట : 1922 నవంబరులో జరిగిన అంతర్జాతీయపార్టీ నాల్గవ కాంగ్రెసు సమావేశంలో, (తన జీవితాంత్య సందేశంగా) లెనిన్ మహాశయుడు యిచ్చిన కట్టకడపటి ఉపన్యాసంలోని మాటలివిగో. చూడండి.

"మొట్టమొదటిసారిగా మనముందరం నేర్చుకోటానికి అవకాశం యేర్పడింది ఈనాడు. నిమ్మళంగా, శాంతంగా, ఎంతకాలం మనం యిలా (విప్లవ పాఠములు) నేర్చుకొనుటకు ధనికరాజ్యాలు అవకాశం ఇస్తారో ఊహించలేను.

యుద్ధం బద్దలయ్యేవరకూ, ప్రతిక్షణమును సద్వినియోగం చేసుకుంటూ, విప్లవపాఠముల నేర్చుకోవాలి...ఇలాచేస్తే, ప్రపంచ విప్లవము సుస్పష్టంగా, సుముఖపరిస్థితు లేర్పడతాయని నమ్మకంగా చెప్పగలను"

ఈ మాటల అంతరార్థమేమి? మరొక ప్రపంచ యుద్ధం రాకతప్పదు. అన్నిదేశాలలో మా విప్లవ పక్షాలు తయారై, సిద్ధంగావుండాలి అనేగదా ఈ హెచ్చరికను ఏ విధంగా పాటించగల్గారు?

## మనకు స్వరాజ్యం వచ్చిందా!

ఇక ఆంగ్లో-సోవియట్ ఒడంబడికనుగురించి మసిపూసి ఎంత మారేడుకాయ చేయబూనినా, యదార్థ సత్యాన్ని దాచగలరా? అట్లాంటిక్ అష్టసూత్రాలు భారతదేశానికి వర్తించవని బ్రిటిషు పెత్తందారుల వ్యాఖ్యలు, ఇండియాసమస్య [illegible]ల్ గా, ప్రాధాన్యత వహించినా మనసున్న[illegible] సంయుక్తజాతుల ప్రభుత్వాల మూకీ భావం ఏమి తెల్పుతున్నాయి ఇండియా సమస్య బ్రిటిష్‌సామ్రాజ్య సమస్యని అంగీకరించుట గాదా? అట్టితరి సంధిలోని 5-వ షరతులో "అంతరంగిక వ్యవహారాలలో జోక్యం వుండరాదు". అను షరతు తాత్పర్యమేమి?

సంయుక్తజాతుల ఒడంబడికపై, యిండియా ప్రభుత్వప్రతినిధి సంతకం పెట్టినంత మాత్రాన, ఇండియాసమస్య బ్రిటిష్‌ప్రభుత్వం చేతులలోలేదని భ్రమించుట, భారతదేశానికి యీపాటికే స్వరాజ్యం సంప్రాప్తించిందనుటయే

సంధిలోని 3, 5, 6 షరతులను, అట్లాంటిక్ ఛార్టర్, దానిపై బ్రిటిష్‌పెత్తందారు వ్యాఖ్యలు, రష్యానుగూడ మినహాయింపక సంయుక్త రాజ్యాధికారుల మూకీభావం-ఇవన్నీ సమన్వయం పరచుకుంటే "సామ్రాజ్యాంతర్గత వ్యవహారాలలో స్టాలిన్ జోక్యంకల్పించుకోరాదు" అనే స్పష్టమగుటలేదా?




## స్టాలిన్ చలవ

అంతేగాదు విపరీతం గొల్పునట్లు వ్యవహరించుతున్నాయి సోవియట్ పత్రికలు; తమ మిత్ర సామ్రాజ్య చెలకానిపాటకు వంతపల్కుతున్నాయిగూడా ఆ పత్రికలు.

బానిసదేశాల స్వాతంత్ర్యోద్యమాల బలపరచవలసిన బాధ్యత వాటిపైవుండ, బలపరచకపోగా, "గాంధిజీబలుకుబడి భారతదేశంలో (హారతికర్పూరంలాగా) అంతర్థాన మౌతున్నది"అని ప్రచారము చేయుటద్వారా, పతిత ప్రజల స్వాతంత్ర్యోద్యమాలపై చన్నీళ్లు జల్లుతున్నవి...

ఇదంతా 'స్టాలిన్ నామ్' ఫలితమేఅని ఊహించలేరా? సామ్రాజ్య చెలిమి, మొగమాటము, సోవియట్‌రష్యాయే పితృదేశంఅను పక్షపాతమును కాస్సేపు అవతలపెట్టి, నిష్పాక్షికంగా ఆలోచించండి, అర్థమవుతుంది - 'ఆంగ్లో- సోవియట్ సంధి' తత్వము, అంతరార్థము.

## సోషల్ ఫేసిస్టులు

జాతీయ యువజన, విద్యార్థిసంఘాల పేరతో, యువజన, విద్యార్థిఉద్యమాల విధ్వంసమునకు పూనుకున్నారని మరొకనింద. జాతీయవిధ్వంసాన్ని సాగిస్తున్న సోషల్ ఫాసిస్టులను రాజకీయ రంగంలో విధ్వంసం చేయుట, జాతీయధర్మమే...

మరికొన్ని వాంఛాలను, సంపూర్ణ వ్యక్తి స్వాతంత్ర్యం వున్నవాళ్ళే, జవాబీయ సాధ్యమగునని [illegible] మేగదా!

వచ్చేవారం.

" ప్రజాసంఘాలు - దొంగదేశభక్తులు "

## గాంధీజీ ఆరోగ్యం

గాంధీజీ ఆరోగ్యంనుగురించి ఆర్గురు డాక్టర్ల సంతకంతో 18 తేదీన వెలువడిన ప్రకటనలో 'యురేమియా' ఎక్కువౌతున్నదని, హృదయ బలహీనత అధికంగా వున్నదని, ఆతుర్దా అధికమవుతున్నదని వుంది.

★

వైస్‌రాయ్ కార్యవర్గసభ్యులు అనీ, నళినీరంజనసర్కార్. మోడీగారలు ముగ్గురు గాంధీజీ నిరశనవ్రత సందర్భంలో వారివిడుదల విషయమై అభిప్రాయభేదంవల్ల రాజీనామాయిచ్చారు.

---

**తిక్కవరపు రామిరెడ్డిగారిపుత్రిక అరెస్టు.** తిక్కవరపు రామిరెడ్డి గారి 4-వ పుత్రిక శకుంతలదేవి మద్రాసులో 17 తేదిన అరెస్టుఅయినది. కేసు విచారణ కాలేదు. తండ్రి, అక్కచెల్లెండ్రు మద్రాసు వెళ్లియున్నారు. —

- పక్షిరాజా టాకీసు సమర్పణ -

★ చిత్రనళీయము ★

నెల్లూరు టవున్ హాల్లో — 22-2-43

రాత్రి [illegible] గంటలకు

బాహుక : [illegible] అద్దంకి శ్రీరామమూర్తి

కలి : నెల్లూరు నాగరాజరావు

[illegible]: కాకి [illegible]

దమయంతి: [illegible]

టిక్కెట్టు ధరలు

రు3-4-0, 2-4-0, 1-8-0, 0-9-0, 0-4-6

స్త్రీలకు: 2-4-0, 1-4-0, 0-6-9.

## మైకా ప్లాట్లు

### యాలం వాయిదా.

గూడూరు గ్రామంలో వేంచేసియుండు శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి స్వాధీనానుభవంలోయుండు గూడూరుతాలూకా మేకనూరు శ్రోత్రియంలోని మైకాప్లాట్లను యిదివరలో తే 15-1-1943 దిన గూడూరులో దేవస్థానం ఆఫీసువద్ద సదరు ప్లాట్లను మైకావర్తక సమూహానికి కౌలుకుయిచ్చుటకు యాలం జరుపబడునని ప్రకటించియుంటిమి. కొన్నికారణములు గమనించి, వ్యవధిలేనందున తే 26-2-1943 ది మధ్యాహ్నం 3 గంటకు దేవస్థానం ఆఫీసువద్ద గూడూరులో యాలంజరుపబడునని యిందుమూలకముగా తెల్పనైనది.

సదరు శ్రోత్రియంలో లోగడ పనిచేసిన గనులున్ను, మైకారవ్వుండను రాతిగల శోధనప్రదేశములున్నూ వున్నవి. సదరు ప్రదేశము షుమారు 600 యకరాలను 17 ప్లాట్లుగా విభజింపబడియున్నవి. కావలసినవారికి మేకనూరు గ్రామంలోని [illegible] ప్లాట్లను చూపగలరు. [illegible] వివరములు తెల్పగలరు. మిగత కౌలుషరతులు [illegible] గూడూరులో దేవస్థానం ఆఫీసులో తెలియగలవు.

ఇట్లు,

గూడూరు } కె. రామశాస్త్రులునాయుడు
15-2-43 } మేనేజరు ట్రస్టీ.

Printer, Publisher, & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dandnyari St, Nellore (S. I.)